ఎంఎంఎస్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 12: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మాస్టర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎంఎంఎస్) కోర్సు పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎంఎస్ రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 3 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

యూజీసీ నెట్ పేపర్ - 1 పరీక్షకు ఉచిత శిక్షణ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ సీవీ రంజని

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 12: ఉస్మానియా యూనివర్సిటీ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ) ఆధ్వర్యంలో యూజీసీ నెట్ పేపర్- 1 పరీక్షకు ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. సీఎఫ్‌ఆర్‌డీ భవనంలోని ఈ క్లాస్‌రూంలో నిర్వహించిన శిక్షణ ప్రారంభోత్సవంలో హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సీవీ రంజని, కోఆర్డినేటర్ డాక్టర్ పి. మురళీధర్‌రెడ్డి, ఓయూ సివిల్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్‌రావులు మాట్లాడుతూ .. నెట్ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. విద్యార్థుల వి ద్యాప్రమాణాలను మెరుగుపరచడం తోపాటు వారి లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడుతుందని ఆమె చెప్పారు. ఈ శిక్షణకు విద్యార్థులు అధిక సంఖ్య లో హాజరయ్యారు.

డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే ముఠాగోపాల్

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో మంచినీటి పైప్‌లైన్ల పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్



చిక్కడపల్లి స్ట్రీట్ నం. 10లో డ్రైనేజీ పనుల ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే , తదితరులు

చిక్కడపల్లి, డిసెంబర్ 12 : ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అందులో భాగంగానే డ్రైనేజీ , మంచినీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గురువారం రాంనగర్ డివిజన్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద రూ.35 లక్షల వ్యయంతో నూతన మంచినీటి పైప్‌లైన్ పనులు, అదేవిధంగా బాగ్‌లింగంపల్లి చిక్కడపల్లి స్ట్రీట్ నం-10 లోటస్ కాపీలైన్‌లో రూ.23 లక్షల వ్యయంతో, సోప్ ఫ్యాక్టరీ లైన్‌లో రూ.10లక్షల వ్యయంతో , శివమెడికల్ పక్కవీధిలో మరో రూ.8లక్షల వ్యయంతో నూతన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ రవి చారి, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్లవారీగా డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగతుందని తెలిపారు. అవసరం ఉన్న చోట్ల నూతన పైప్‌లైన్ల ఏర్పాట్లు, మరమ్మతులు చేయిస్తూ శాశ్వతంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగ్‌లింగంపల్లి వాటర్‌వర్క్స్ మేనేజర్ జీవన జ్యోతి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, మీడియా ఇన్‌చార్జి ప్రభాకర్, నాయకులు మురళి, కృష్ణ, జయదేవ్, నాగభూషణం, శివయాదవ్, ఇంద్రసేనారెడ్డి, టెంపుల్ జనార్దన్, నితిన్, ఎంవీ జనార్దన్, శ్రీను, మహేశ్, మధు, వెంకటేశ్, శ్రీకాంత్ ముదిరాజ్, శ్రీనివాస్, గోకనవీన్, జ్ఞానేశ్వర్, శ్రీధర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన మసీదు కమిటీ ప్రతినిధులు

సమస్యలను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 12 : ముస్లిం శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహమ్మదీయ మసీదు కమిటీ ప్రతినిధులు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గురువారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారు అయనను కలిసి శ్మశానవాటికలో రోడ్డు, లైట్లు, తాగునీరు, పారిశుధ్యం, తదితర సమస్యలు ఉన్నాయని వివరించారు. పలు బస్తీల్లో కూడా నూతన సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే తలసాని ..తాను వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి శనివారం పర్యటించి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. బన్సీలాల్‌పేట్ బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జావెద్, కార్యదర్శి అన్వర్, అబ్బాస్, జహంగీర్, శాబుద్దీన్, నుస్రత్, షకీల్, లక్ష్మీపతి, ప్రేమ్‌కుమార్, కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన వర్గీకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి భిక్షపతి మాదిగ

ముషీరాబాద్, డిసెంబర్ 12: ఎస్సీ రిజర్వేషన్‌లను జనాభా ప్రాతిపదికన అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి భిక్షపతి మాదిగ డిమాండ్ చేశారు. గురువారం ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అ తిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడం అంటే అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడవడమేనని అన్నారు. ఎస్సీ వర్గీకరణ మీద నియమితులైన ఏకసభ్య కమిషన్ జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, గండి కృష్ణ, దశరథ్, ఎల్లయ్య, రాములు, శంకర్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి ఎమ్మెల్యే మర్రి పూజలు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 12: గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని యాదవనగర్‌లో కన్యస్వాములు శ్రీరాములు యా దవ్ , మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యం లో గురువారం ఉదయం అయ్యప్ప మహా పడిపూజ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్, తదితరులు హాజరై పూజలు చేశారు.

రైల్వే సంచాలన్ భవన్‌లో విజయ డెయిరీ పార్లర్ ప్రారంభం



విజయ డెయిరీ పార్లర్ ప్రారంభంలో డెయిరీ, రైల్వే అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 12: తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ (విజయ డెయిరీ) రాష్ట్రంలో పాల ఉత్పత్తుల అమ్మకాలు పెంచేందుకు నూతనంగా పార్లర్‌లను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే సంచాలన్ భవన్‌లో విజయ డెయిరీ పార్లర్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మాలిని జైన్, డివిజనల్ రైల్వే మేనేజర్ భర్తేశ్ కుమార్ జైన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఆరు దశాబ్దాలుగా రైల్వేలతో కొనసాగుతున్న స్నేహబంధాన్ని గుర్తు చేశారు. డెయిరీ పార్లర్‌లు ఇప్పటికే పలు రైల్వే స్టేషన్లలో పనిచేస్తున్నాయని చెప్పారు. రాబోయే రోజుల్లో చర్లపల్లి రైల్వేస్టేషన్ వంటి ప్రదేశాల్లో సేవలను విస్తరిస్తామని తెలిపారు. నూతనంగా మరిన్ని డెయిరీ పార్లర్‌ల ఏర్పాటుకు రైల్వే అధికారులు మద్దతు కోరారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడుతున్న బాధితులు ఎం.బి.కృష్ణ , తదితరులు

చిక్కడపల్లి, డిసెంబర్ 12 : గాంధీనగర్ డివిజన్, స్వామి వివేకానంద నగర్ బస్తీలో ఇండ్లు కోల్పోయి సంవత్సరం అవుతున్నా.. ఇప్పటి వరకు మాకు న్యాయం జరగలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించి న్యాయం చేయాలని బాధితులు ఎం.బి.కృష్ణ, జ్ఞానేశ్వర్, ఆనంద్ రావు, వసంత్‌లు గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. తాము ఇండ్లు కోల్పోయి సంవత్సరం అవుతున్నా.. ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలిపారు. ఇప్పటికైనా తమకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని బాధితులు కోరారు.

14న దత్త జయంతి

అంబర్‌పేట : నల్లకుంట బాయమ్మ గల్లీలో ప్రతిఏడాది లాగా ఈసారి ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ శనివారం దత్త జయంతి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సాయిమోహన్ తెలిపారు. ఉదయం 10 గంటలకు జయంతి కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరవుతున్నారని తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమ, తదితరులు

సికింద్రాబాద్, డిసెంబర్ 12 : సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాయకులతో కలిసి కార్పొరేటర్ హేమ గురువారం పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఈ పనులను దాదాపు రూ.14 లక్షల వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు అయ్యాయని తెలిపారు .అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు యాదగిరి, గౌతమ్, శంకర్, మహిళా నాయకులు లక్ష్మి, లలిత,అర్చన,స్థానికులు పాల్గొన్నారు.

నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం

హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్‌రెడ్డిని గురువారం గ్రంథాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అయోధ్య, మహేందర్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, సుకేశ్ కుమార్, రామ్మోహన్, అవినాశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. *– చిక్కడపల్లి, డిసెంబర్ 12*

వాలీబాల్ టోర్నమెంట్‌కు గాంధీ వైద్య విద్యార్థులు ఎంపిక

కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ పురుషుల వాలీబాల్ జట్టు ఎంపిక గురువారం గాంధీ వైద్య కళాశాలలో జరిగింది. ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు కేరళ, తిరువనంతపురంలో జరుగనున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో ఈ 12 మంది సభ్యుల జట్టు పాల్గొననున్నది. గాంధీ మెడికల్ కాలేజీ నుంచి ఎంపికైన క్రీడాకారులు జీవన్, యువరాజ్, అరుణ్, కిశోర్, శ్రీకర్‌లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇందిర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవిశేఖర్‌రావు, డాక్టర్ వినోద్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎ.వేణు అభినందించారు. *– బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 12*

సీవరేజీ లైన్ నిర్మాణ పనుల పరిశీలన

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 12: బౌద్ధనగర్ డివిజన్ రోడ్ నంబర్ 6లో చేపట్టిన సీవరేజీ లైన్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కంది శైలజ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రూ.ఏడు లక్షల వ్యయంతో ఈ లైన్ నిర్మాణ పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ, డిసెంబర్ 12 : ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులో ఉంటానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్ నింబోలిఅడ్డా, తదితర బస్తీల్లోగురువారం ఎమ్మెల్యే కాలేరు, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్ పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు. కొన్ని రోజులుగా లోప్రెషర్ నీటి సమస్య తలెత్తుతుందని, స్పీడ్‌బ్రేకర్లు, సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పెండింగ్‌లోని ఉన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏ డివిజన్‌లోనైన డ్రైనేజీ, నీటి సమస్య వచ్చిన అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. డివిజన్లను అభివృద్ధి చేస్తూ, మౌలిక సదుపాయలు కల్పించేందుకు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ .కృష్ణయ్య



సమావేశంలో ఆర్. కృష్ణయ్యను సత్కరించిన బర్క కృష్ణ , తదితరులు

ముషీరాబాద్, డిసెంబర్ 12: బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా రాయితీలను కల్పించాలని డిమాండ్ చేశారు. గురువారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన బీసీ సేన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటుచేసి బీసీల అభివృద్ధికి యేటా బడ్జెట్‌లో రూ.3లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని కోరారు. బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళా భరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ.. బీసీ ఉద్యోగ నియామకాల్లో బ్యాక్‌లాక్ విధానం ఎత్తివేయాలని, క్రిమిలేయర్ బీసీలకు అడ్డంకిగా మారిందని అన్నారు. జనాభా దామాష ప్రకారం బడ్జెట్ కేటాయింపులు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీ సేన అధ్యక్షుడు బర్క కృష్ణ అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రామకృష్ణ, నీల వెంకటేశ్, ఈశ్వరప్ప, నందగోపాల్ పాల్గొన్నారు.

ఓయూ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్‌గా ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్

ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్‌ను అభినందిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 12: ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్‌గా ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం. కుమార్ నియామక పత్రం అందజేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన ఆయన ఇంతకుముందు పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా సేవలందించారు. ఆయన గతంలో ఓయూ ఫిజికల్ డైరెక్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్, ఐయూటీ సెక్రెటరీ, నిజాం కళాశాల ప్రిన్సిపాల్, తదితర బాధ్యతలు నిర్వర్తించారు. ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా)లో క్రియాశీలకంగా పనిచేయడంతోపాటు కార్యవర్గంలో వివిధ పదవులకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, అధికారులు, విద్యార్థి నాయకులు అభినందించారు.

దగాపడ్డ కళాకారుల డప్పుల మోత

చిక్కడపల్లి,డిసెంబర్ 12: తెలంగాణ కళాకారులు పాటల పల్లకీలో 32 గంటల దగాపడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమాన్ని గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు నేర్నాల్ కిశోర్ మాట్లాడుతూ నిజమైన ఉద్యమకళాకారులకు ఉద్యోగాలను ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా కళాకారుల పాటలు సబికులను ఆకట్టుకున్నాయి.

మజ్దూర్ యూనియన్ విజయం.. విజయోత్సవ ర్యాలీ



విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్‌రావు, అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్, తదిరులు

మారేడ్‌పల్లి, డిసెంబర్ 12: రైల్వేలో ఇటీవల నిర్వహించిన గుర్తింపు ఎన్నికల్లో దక్షిణ మధ్య రైల్వే వ్యాప్తంగా మజ్దూర్ యూనియన్ విజయఢంగా మోగించింది. తన సమీప ప్రత్యర్థి అయిన ఎంప్లాయీస్ సంఘ్‌పైన 3,105 ఓట్ల అధిక్యంలో ఉంది. మజ్దూర్ యూనియన్ 32,371 ఓట్లు సాధించింది. దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్‌పై నమ్మకంతో ఓట్లు వేసిన రైల్వే కార్మికులకు యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్‌రావు ధన్యవాదాలు తెలిపారు. మజ్దూర్ యూనియన్‌కు సికింద్రాబాద్ జోన్ డివిజన్ ఉద్యోగులు భారీ అధికత్యను అందించారు.

భారీ ర్యాలీ...

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మజ్దూర్ యూనియన్ కేంద్ర కార్యాలయం నుంచి లేఖా భవన్, రైల్ నిర్మాణ్ భవన్, హైదరాబాద్ భవన్, సంచాలన్ భవన్ మీదుగా రైల్ నిలయం వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మజ్దూర్ యూనియ న్ నాయకులు, కార్యకర్తలు, రైల్వే కార్మికులు బాణాసంచాలను కాల్చి ఆట, పాటలతో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ సిహెచ్. శంకర్‌రావు రైల్వే ట్రేడ్ యూనియన్‌లో తమ యూనియన్‌కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించినందుకు పలువురు రైల్వే ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జోనల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్, అసిస్టెంట్ జోనల్ సెక్రటరీ ఉదయ భాస్కర్, సరోజినీరెడ్డి, పిల్లల మర్రి రవీందర్, ఖాజాబాబా, సంజీవయ్య, సీసీఎస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి, నాగలక్ష్మి, యుగంధర్ యాదవ్, వినయ్, సమ్మయ్య, రాజేందర్, శ్రీనివాస్, అంజియాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

దళిత రాష్ట్ర నేత యాదగిరికి నివాళి

చిక్కడపల్లి, డిసెంబర్ 12: దళిత రాష్ట్ర నాయకుడు యాదగిరి మృతి చెందారు. దీంతో దోమలగూడ పూల్‌బాగ్‌లోని ఆయన నివాసం వద్ద విషాదఛాయలు అలముకున్నాయి. గురువారం మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకుడు వి.శ్రీనివాస్ రెడ్డి ..యాదగిరి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపి, మధు, విఠల్, నారాయణ, అనిల్ తదితరలు పాల్గొన్నారు.

క్యాబ్‌ను ఢీకొన్న అంబులెన్స్

- క్యాబ్ డ్రైవర్‌కు గాయాలు

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 12 : రోడ్డుపై ప్రమాదానికి గురైన క్యాబ్‌ను ప్రభుత్వ అంబులెన్స్ వేగంగా వచ్చి ఢీ కొనడంతో క్యాబ్ డ్రైవర్ గాయాల పాలైన ఘటన సుల్తాన్‌బజార్ పీఎస్ పరిధిలో గురువా రం చోటు చేసుకున్నది. ఎస్ఐ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మూ కాశ్మీర్, బారాముల్లాకు చెందిన మెహ్రాజ్ ఉద్దీన్ .. చాంద్రాయణగుట్ట రాయల్ సీ హోటల్ గల్లీలో ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 8 న ప్యాసింజర్ల డ్రాప్ చేసే క్రమంలో క్యాబ్ (టీఎస్ 10 యూబీ 3413)తో కోఠికి చేరుకొని ప్రయాణికులను దింపాడు. కాచిగూడలో ప్యా సింజర్‌ను పికప్ చేసుకునేందుకు ఆర్డర్ రావడంతో వేగంగా వెళ్తూ కోఠి నుంచి పుత్లీబౌలి మీ దుగా చాదర్‌ఘాట్ దర్గా ఎదురుగా విక్టోరియా ప్లే గ్రౌండ్ వద్ద ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో కారు ముందు, వెనక భాగాలు దెబ్బతిన్నాయి. కారు స్టీరింగ్ తగిలి క్యాబ్ డ్రైవర్‌కు తలకు గాయమైంది. అదే సమయంలో ప్రభుత్వ అంబులె న్స్ (టీఎస్ 29 టీబీ 4818) అదే దిశగా వేగంగా దూసుకువచ్చి క్యాబ్ కుడి వైపు డోర్ భాగాన్ని బలంగా ఢీ కొట్టింది. అంబులెన్స్ ముందు వైపు మడ్‌గార్డ్‌తో పా టు ఎడమవైపు లైట్ భాగం దెబ్బతిన్నా యి. క్యాబ్ డ్రైవర్‌కు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. అంబులెన్స్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని క్యాబ్ డ్రైవర్ సుల్తాన్ బజార్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.